క్లుప్తంగా

పల్స్ పోలియోను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న డాక్టర్ లోహిత

ఇల్లెందురూరల్: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం కోసం పంచాయతీ కార్యదర్శులు, వైద్యసిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ ధన్‌సింగ్, వైద్యాధికారులు డాక్టర్ లోహిత, డాక్టర్ కవిత సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పల్స్‌పోలియో కార్యక్రమానికి ఒక రోజు ముందే గ్రామస్థాయిలో ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. చిన్నారులందరికీ పోలియో వేసేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

రెజ్లింగ్ కోచ్‌కు అభినందన

కొత్తగూడెంటౌన్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ పాటియాలలో రెజ్లింగ్ కోచ్‌గా ఏడాది శిక్షణ పూర్తి చేసుకున్న ఏ.వెంకటప్రసాద్‌ను జిల్లా క్రీడలశాఖ అధికారి పి.పరంధామరెడ్డి అభినందించారు. బుధవారం జిల్లా యువజన క్రీడలశాఖ అధికారిని ఆయన కార్యాలయంలో కోచ్ ఏ.వెంకటప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీహుస్సేన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సూపరింటెండెంట్ ఉదయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా నరసింహారావు

జూలూరుపాడు: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జూలూరుపాడు మండల అధ్యక్షుడిగా వెంగన్నపాలేనికి చెందిన తంబర్ల నరసింహారావు నియమితులయ్యారు. బుధవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బి.ఉపేందర్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నట్లు నరసింహారావు స్థానిక విలేకరులకు తెలిపారు.

నేడు ధర్నాను విజయవంతం చేయండి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో పనిచేస్తున్న మైనింగ్ స్టాఫ్ సమస్యలపై ఈనెల 29న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు కొత్తగూడెం ఏరియా బ్రాంచి కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016లో జేఎంఈటీగా సింగరేణి సంస్థలో జాయిన్ అయిన మైనింగ్ ఉద్యోగులకు ఓవర్‌మెన్ సర్టిఫికెట్ ఉన్నా.. పోస్ట్ ఇవ్వకుండా మళ్లీ జాబ్ చేయించుకుంటోందని పేర్కొన్నారు. ఇంటర్నల్ అభ్యర్థులకు పదోన్నతులు కల్పించకుండా తాజాగా నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయడానికి నిరసనగా ధర్నా చేస్తున్నట్లు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నర్సరీ పరిశీలన


నాగారంలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

పాల్వంచరూరల్: నాగారం గ్రామంలోని నర్సరీని బుధవారం ఎంపీడీఓ కె.విజయభాస్కర్ రెడ్డి పరిశీలించారు. నర్సరీలోని మొక్కల సంరక్షణలో తగు జాగ్రత్తలను పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఎంపీడీఓ వెంట ఎంపీఓ నారాయణ, గ్రామకార్యదర్శి పాల్గొన్నారు.

గృహోపకరణాలు దగ్ధం

పాల్వంచరూరల్: షార్ట్‌సర్క్యూట్ కారణంగా బోజ్యాతండాలోని ఓ ఇంట్లో గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. బాధితులు తెలిపిన వివరాలు... మంగళవారం రాత్రి అంగోతు సుక్యా తన ఇంట్లో ల్యాప్ ట్యాప్ చార్జింగ్ పెట్టి బయటకు వెళ్లాడు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చేలరేగాయి. ఈ ప్రమాదంలో రూ.1.30 లక్షల వస్తువులు దగ్ధమయ్యాయి. ఆర్ఐ హచ్యా సంఘటన స్థలానికి బుధవారం వెళ్లి పరిశీలించి పంచనామా చేశారు.

పాఠశాలలకు లైబ్రరీ బుక్స్ అందజేత


బుక్స్ అందజేస్తున్న ఎంఈఓ వెంకట్

జూలూరుపాడు: స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం పాఠశాలలకు లైబ్రరీ బుక్స్‌ను జూలూరుపాడు ఎంఈఓ గుగులోత్ వెంకట్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 23 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన హెచ్ఎం, ఉపాధ్యాయులకు లైబ్రరీ బుక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం

- పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు
- ఒక నిమిషం నిబంధన అమలు

పాల్వంచరూరల్: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాలు గురుకుల బాలుర, ప్రభుత్వ జూనియర్, కేఎల్ఆర్ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ స్కూల్‌లో మొత్తం 1,255 మందిగాను 1,109మంది పరీక్ష రాయగా, 146 మంది గైర్హాజరయ్యారు. నిమిషం నిబంధన అమలుతో విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. అరగంట ముందు విద్యార్థులను తనిఖీ నిర్వహించి పరీక్ష హాల్లోకి పంపించారు. తహసీల్దార్ వివేక్ పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు.

జూలూరుపాడు: స్థానిక కేజీబీవీ కళాశాల, సాధన జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు కేజీబీవీ కళాశాల పరీక్ష కేంద్రంలో బుధవారం పరీక్ష రాశారు. మొత్తం 112 మంది విద్యార్థులకు గాను 106 మంది హాజరు కాగా, ఆరుగురు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ పద్మజ తెలిపారు.


టేకులపల్లి: పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఇల్లెందు: ఇల్లెందులో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. సాహితీ, సుదిమళ్ల గురుకులం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య కాలేజీ నాలుగు కేంద్రాల్లో 1,032 మందికి 904 మంది హాజరు కాగా 128 మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు తెలుగు, సంస్కృతం పరీక్ష జరిగింది. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయగా సీఐ కరుణాకర్ పర్యవేక్షించారు.

టేకులపల్లి: ఇంటర్ పబ్లిక్ పరీక్షలు టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రంలో బుధవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మొత్తం 148 విద్యార్థులకు గాను 139 మంది హాజరు కాగా 9 మంది గైర్హాజరయ్యారని సీఎస్ కల్పన, డీఓ బాబు తెలిపారు. తహసీల్దార్ దొడ్డి పుల్లయ్య, సీఐ సురేష్, ఎస్ఐ షేక్ సైదా రహూఫ్‌లు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.


కొత్తగూడెంఅర్బన్: హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు


పాల్వంచరూరల్: గురుకుల కళాశాలలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది




కొత్తగూడెంఅర్బన్: విద్యార్థులను తనిఖీ చేస్తున్న దృశ్యం, విద్యార్థినులకు సూచనలు చేస్తున్న సీఐ కరుణాకర్, పరీక్ష కేంద్రంలోకి వస్తున్న దివ్యాంగురాలు


రామవరంలోని ఎస్ఆర్ కళాశాలలో తనిఖీ చేస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు


టేకులపల్లి: ప్రభుత్వ జూనియర్ కాలేజీలో...


పర్యవేక్షిస్తున్న సీఐ, ఎస్ఐ




చివరి నిమిషంలో పరుగులు తీస్తున్న విద్యార్థులు


ఇల్లెందు: ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద..




పాల్వంచరూరల్: పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థినులు, జూలూరుపాడు: పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థినులు, కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు

టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలి..

కొత్తగూడెంటౌన్: టైలర్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా అన్నారు. బుధవారం టైలర్స్ డే సందర్భంగా ఎంజీ రోడ్డులోని టైలర్ షాపులో నిర్వహించిన టైలర్స్ డేకు ముఖ్యఅతిథిగా ఎస్‌కే సాబీర్‌పాషా హాజరై కేక్ కట్ చేశారు. మాట్లాడుతూ... వ్యాపారంలో కార్పొరేట్ సంస్థలు ప్రవేశించడంతో టైలర్లకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో టైలర్లు అబిద్, ఏఏ రహీం, రాంబాబు, ఇమ్రాన్, శంకర్, షఫీ, నాగరాజు, సుదర్శన్, మల్లేష్, గోనె సురేష్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తలసేమియాపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న అనిత

ఇల్లెందు: ప్రాణాంతకంగా మారుతున్నతలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియాపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు పి.అనిత సూచించారు. ఇల్లెందులోని సాహితి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ దామోదర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. జిల్లాలో తలసేమియాతో జన్మిస్తున్న చిన్నారుల సంఖ్య పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఈ విషయమై విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే, తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదానం చేయాలని కోరారు. ఈసమావేశంలో సంస్థ బాధ్యులు పి.పావని, పి.రవిచంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

పాల్వంచరూరల్: మేడారం జాతరలో బందోబస్తు డ్యూటీకి వెళ్లిన వాజేడు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ పాడెం కోటేశ్వరరావు ద్విచక్రవాహనంపై వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ఈనెల17వ తేదీన మృతి చెందాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లా 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్స్ కలిసి రూ.2.05 లక్షల నగదును బుధవారం దశదిన కర్మలో పాల్గొన్న కానిస్టేబుళ్లు కోటేశ్వరరావు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు.

తునికాకు టెండర్లు నిర్వహించండి..

ఇల్లెందురూరల్: తునికాకు టెండర్లు వెంటనే నిర్వహించి తక్షణమే మోడెం కొట్టించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో బుధవారం ఎఫ్ఆర్ఓ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వేసవిలో గిరిజనులకు జీవనోపాధి అయిన తునికాకు సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం టెండర్లు నిర్వహించకపోవడం విచారకరమన్నారు.

ఈ ప్రక్రియను పూర్తి చేయడంతోపాటు యాభై ఆకులకట్టకు రూ.5 చెల్లించాలని, ఇతర పనులకు గత రేట్ల కంటే 30 శాతం అదనంగా చెల్లించాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన కూలీలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.


ఎఫ్ఆర్ఓకు వినతిపత్రం అందజేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

కార్యక్రమంలో ఎట్టి నర్సింహారావు, మోకాళ్ల కృష్ణ, చిన్నస్వామి, పూనెం కోటయ్య, కొక్కు సారంగపాణి, గొని నాగేశ్వరరావు, నరాటి వెంకన్న, మోహన్‌రావు పాల్గొన్నారు.

విప్లవ పార్టీలు ఐక్యంగా ఉండాలి


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఇల్లెందు: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) విలీన మహాసభలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ చంద్ర అరుణ, ఆ పార్టీ ఇప్టూ జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలీ అన్నారు. బుధవారం ఇల్లెందులో ఆపార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ... దేశంలో, రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలకులకు వ్యతిరేకంగా బలమైన విప్లవోద్యమం నిర్మించాల్సి ఉందన్నారు. మోదీ సర్కార్ అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను తిరస్కరించాలని, కమ్యూనిస్టు విప్లవ శక్తులు ఒక్కతాటి మీదకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మూడు విప్లవ పార్టీల విలీనంతో దేశంలో విప్లవోద్యమం బలంగా మారుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ రేసు సరిత, బోసు, భాస్కర్, పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, శేషయ్య, గురునాథం, రంజాన్, వీరన్న, రఘు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

హనుమాతండాలో పారిశుద్ధ్య పనులు

టేకులపల్లి: కోయగూడెం పంచాయతీ హనుమాతండాలో పారిశుద్ధ్యం కొరవడింది. వారం రోజుల పాటు శానిటేషన్ డ్రైవ్ చేసినప్పటికీ ఇక్కడ మాత్రం పారిశుద్ధ్య పనులు చేపట్ట లేదని ఈనె 26న 'పారిశుద్ధ్యం అధ్వానం'అనే శీర్షికన సాక్షిలో ప్రత్యేక వార్తా కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. ఎంపీడీఓ రవీంద్రరావు, ఎంపీఓ జేఎల్ గణేష్ గాంధీల ఆదేశాల మేరకు కార్యదర్శి వసంతరావు బుధవారం హనుమా తండాలో సిబ్బంది చేత పారిశుద్ధ్య పనులు చేయించారు. కాలువలు శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

పాఠశాల వద్ద మట్టి తొలగింపు..

దాసుతండా పంచాయతీ సింగ్యా తండా ప్రాథమిక పాఠశాల వరకు ప్రధాన రహదారి నుంచి సీసీ రోడ్డు వేశారు. ఈ రోడ్డు వేసి సుమారు సంవత్సరం కావస్తోంది. నెల రోజుల క్రితమే ఈ రోడ్డుకి సైడ్ బరమ్స్ కోసం రోడ్డు పొడవునా స్కూల్ వరకు రోడ్డు మధ్యలో మట్టి పోశారు. దీంతో చిన్నారుల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఇక్కడే అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉంది. ఈ మేరకు ఈనెల 26న 'మట్టి పోశారు...చదును మరిచారా'అనే శీర్షికన సాక్షిలో ప్రత్యేక వార్తా కథనం ప్రచురితమైంది.

సాక్షి ఎఫెక్ట్..

దీనికి అధికారులు స్పందించారు. అధికారులు ఆదేశాల మేరకు కార్యదర్శి శరత్ బుధవారం సిబ్బందితో మట్టిని చదును చేయించారు.

తనిఖీలు చేపట్టిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్

టేకులపల్లి మండలంలో కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా కూల్ డ్రింక్స్ అమ్మకాలు చేపడుతున్నారు. గడువు తేదీ ముగిసినా విక్రయిస్తున్నారు. మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లో వందలాది కూల్ డ్రింక్స్ షాపులు ఉన్నాయి. అధిక శాతం షాపుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ఈనెల 27న 'ప్రజల ఆరోగ్యంతో చెలగాటం'అనే శీర్షికన సాక్షిలో ప్రత్యేక వార్తా కథనం ప్రచురితమైంది. దీనిపై కలెక్టర్ ప్రియాంక తీవ్రంగా స్పందించారు. తక్షణమే తనిఖీలు చేపట్టాలని ఆహార తనిఖీ శాఖను ఆదేశించారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాయపూడి కిరణ్‌కుమార్ బుధవారం టేకులపల్లిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇకపై తరుచూ తనిఖీలు ఉంటాయన్నారు. ఆయన వెంట సహాయకుడు దస్తగిరి ఉన్నారు.

'పది' విద్యార్థులకు వీడ్కోలు

సుజాతనగర్: సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం చిట్లూరి వీరభద్రరావు మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకరావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

హైస్కూల్ వార్షికోత్సవం

ఇల్లెందురూరల్: చల్లసముద్రం హైస్కూల్ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకలో విద్యార్థులు జానపద, సినీగేయాలతో అలరించారు. అంతకు ముందు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం వార్షికోత్సవ కార్యక్రమంలో పలు క్రీడాంశాలలో, సైన్స్ ఫేర్‌లో విజేతలకు ప్రధానోపాధ్యాయుడు పిల్లి శ్రీనివాస్ జ్ఞాపికలను అందజేశారు. మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధుల తోడ్పాటుతో పాఠశాలకు అవసరమైన అనేక సదుపాయాలు కల్పించారని వారికి ధన్యవాదాలు తెలిపారు.

పోషకాహారంపై అవగాహన

ఇల్లెందు: ప్రతీ మానవుడికి పోషకాహారం అవసరమని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ అన్నారు. బుధవారం ఇల్లెందులోని సింగరేణి హైస్కూల్‌లో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శరీరం ఫిట్‌గా ఉండాలంటే పోషకాలు మెండుగా ఉండాలని, జంక్ ఫుడ్ తీసుకుంటే అనేక అనర్థాలు ఉంటాయని తెలిపారు. ఆహారంలో పండ్లు, ఆకు కూరలు, కూరగాయలు ఎక్కువ తీసుకోవాలని కోరారు. పౌష్టికాహారంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, హెచ్ఎం టి.వెంకటేశ్వర్లు, ఎస్.సుధాకర్, సేవా సెక్రటరీ విజయ, సులక్షణ, సేవా సభ్యులు శిక్షకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

వైద్య శిబిరం

జూలూరుపాడు: కొత్తూరు గ్రామ పంచాయతీ జడలచింత గ్రామంలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలో పలువురు జ్వరాలతో బాధపడుతున్నారని, వైద్యశిబిరం ఏర్పాటు చేసి మెరుగైన వైద్యసేవలు అందించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ డాక్టర్ తేజశ్వనికి వినతిపత్రం మంగళవారం అందజేశారు. స్పందించిన డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 51 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా ముగ్గురు జ్వరం, ఐదుగురు ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలకు ఆరోగ్య సలహాలు ఇవ్వడంతోపాటు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి, చైతన్య పరిచినట్లు డాక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌ఓ వి.వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం రాణి, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలపై దృష్టి పెట్టాలి

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, కాలేజీల్లో వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు, వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా శాస్త్ర సాంకేతిక రంగాలపైనే ఆధారపడి ఉంటుందన్నారు. కొత్తకొత్త ప్రయోగాలు చేయాలని పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


కొత్తగూడెంఅర్బన్: సెయింట్ జెవియర్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు


పాల్వంచ: సైన్స్‌ఫేర్‌లో పాల్గొన్న విద్యార్థులు


జూలూరుపాడు: సాయి ఎక్సలెంట్ స్కూల్‌లో ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ


ఇల్లెందు: ప్రదర్శనలను తిలకిస్తున్న చైర్మన్ డీవీ, మార్గదర్శిని డైరెక్టర్లు


ఇల్లెందురూరల్: మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ


సూపర్‌బజార్(కొత్తగూడెం): వరంగల్ జోనల్ కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు